శ్మశానం ఆక్రమణలపై చర్యల కోసం వినతి

ప్రజాశక్తి–ఉప్పలగుప్తం

పంచాయతీ పరిధిలో ఉన్న శ్మశానవాటికల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ జె.వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందించారు. ఉప్పలగుప్తం శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి కంచె వేశారన్నారు. అంతేకాకుండా ఆ స్థలంలో కొబ్బరి మొక్కలు నాటారని తెలిపారు. పందుల పెంపకం కోసం పాకలు వేసి ఆక్రమించారని వారు తహశీల్దార్‌కు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు మధుర ప్రతాప్, పండు చిరంజీవి, కుంచె రాజేష్, ఎం.శ్రీనివాసరావు, వి.వెంకటరమణ, పి.ధర్మరాజు, పి.నాగరాజు, మాకే నాని, ఎన్.వెంకటేశ్వరరావు, మాకే వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జిఒ1ను రద్దు చేయాలి

గాంధీ విగ్రహం వద్ద వామపక్షాల నిరసన

ప్రజాశక్తి – అమలాపురం, ముమ్మిడివరం

రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అప్రజాస్వామిక జిఒ1ను తక్షణమే రద్దు చేయాలంటూ సిపిఎం, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఈ జిఒను తీసుకొచ్చిందన్నారు. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన పౌరహక్కుల్ని హరించాలని చూడటం తగదన్నారు. ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. రోడ్లపైన ర్యాలీలు, సభలు జరిపితే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయనుకుంటే గుంటూరులో గ్రౌండ్‌లో సభ జరిపినప్పటికీ దుర్ఘటన జరగడం పోలీసుల వైఫల్యమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ప్రజాస్వామ్య, పౌరహక్కులను కాలరాయడానికి ఇటువంటి జిఒను తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు డిమాండ్ల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం, హక్కుల రక్షణ కోసం చేస్తున్న ఆందోళనలను పోలీసుల సాయంతో రాష్ట్ర ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. ముందస్తు అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. సభలకు, ర్యాలీలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ఉన్న గ్రౌండ్‌లనూ ప్రభుత్వం ఆక్రమించుకొని పట్టణాల్లో ఖాళీ స్థలమన్నది లేకుండా చేస్తుందన్నారు. ఊరికి దూరంగా ప్రజలతో సంబంధం లేకుండా సభలు జరుపుకోవడం ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రధాన పట్టణాలలో సభలు జరుపుకోవడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని, ప్రదర్శనలకు అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర వాదులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, న్యాయ కోవిదులు దీన్ని వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ పచ్చిమాల వసంతకుమార్, ఉపాధ్యక్షులు వి.హరీష్, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగవరలక్ష్మి, టిడిపి నాయకులు భాస్కర రామకృష్ణ అబ్బిరెడ్డి చంటి, వలవల శివరావు, అంకం సత్యనారాయణమూర్తి, కుంచె వెంకన్నబాబు, నిమ్మకాయల సురేష్, వై.రామచంద్రరావు, కె.నాగబాబు, యు.సురేష్, ఎన్.సత్యనారాయణ, ఎం.శ్రీను, ఐ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తొలుత సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ జిఒ 1 ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమన్నారు. ఇది పౌర హక్కులను హరిస్తుందన్నారు. తక్షణమే ఈ జిఒను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నిమ్మకాయల వెంకటేష్, కోశాధికారి నక్కా అరుణ్‌కుమార్, పెట్టా శివప్రసాద్, ఎం.శ్రీనివాస్, సిపిఎం నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీరరాఘవులు, సత్యనారాయణ, సిఐటియు కార్యకర్తలు కె.గోవిందరాజులు, కె.శివ, వి.ప్రసాద్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిఐటియు నాయకులు

అమలాపురంలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, కలెక్టర్ హిమాన్షుశుక్లా

జగనన్న చేదోడుతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి – అమలాపురం

జగనన్న చేడోడు పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బిసి వర్గాలకు ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక భరోసాన్ని అందించాలనే సంకల్పంతో ఏటా రూ.10వేలు ప్రభుత్వం అంది స్తుందని కలెక్టర్ హిమాన్షుశుక్లా పేర్కొన్నారు. జగనన్న చేదోడు 3వ విడత నిధులు విడుదల కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ముఖ్య మంత్రి జగన్ ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాలకు చెందిన రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు –ఏడాదికి రూ.10వేల చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. వారి జీవనోపాధి, జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల వారికి ఐదేళ్ల వ్యవధిలో ఈ సాయం అందుతుందన్నారు. వరుసగా మూడో ఏడాది జగనన్న చేదోడు పథకం కింద లబ్ధిదారుకలు సొమ్మును విడుదల చేశారన్నారు. ఇది నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమవుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ సీమ జిల్లా వ్యాప్తంగా 11,419 మందికి రూ.11.42 కోట్ల మేర లబ్ధి చేకూరింద న్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది 1,310 మంది అదనంగా లబ్ధిని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ ఖాదర్‌వల్లీ, రాష్ట్ర దశ్యకతల అకాడమీ చైర్మన్ కె.సత్య శైలజ, పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కలెక్టర్ పేరున ప్రత్యేక పూజలు

అమలాపురం రూరల్ : కలెక్టర్ హిమాన్షు శుక్లా పుట్టినరోజు సందర్భంగా చిందాడగరువు జనసేన పార్టీ ఎంపిటిసి సభ్యురాలు మోటూరి కనకదుర్గ ఆమె భర్త వెంకటేశ్వరరావు దంపతులు సోమవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో కలెక్టర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కలెక్టర్ బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కొంకాపల్లి హరి మనోవికాస కేంద్రంలో మానసిక విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి బిస్కెట్స్, చాక్లెట్స్ పంచి పెట్టారు. అనంతరం పట్టణంలో 100 మంది అనాధలకు, వద్ధులకు, బిక్షగాళ్లకు, స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఇఒ సత్యనారాయణరాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రరావు దంపతులకు సత్కారం

ఆలమూరు : రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీల్లో విజేతగా నిలిచిన గుమ్మిలేరు రైతు కోరా వీరభద్రరావును సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం ఘనంగా సత్కరించారు. రాయవరం మండలం మాచవరంలో జరిగిన ఈ రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలలో వీరభద్రరావుకు చెందిన ఎడ్లు వివిధ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచాయి. కోరా వీరభద్రరావు, వీరవెంకటసత్యవేణి దంపతులను సర్పంచ్ రాంబాబుతో పాటు వివిధ గ్రామాల రైతులు, నాయకులు దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు.

రైల్వే లైన్‌కు రాష్ట్ర వాటా విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి – అమలాపురం

కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25శాతం వాటా నిధులను విడుదల చేయాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే సాధన సమితి నాయకులు కలెక్టర్‌తో మాట్లాడారు. 20 ఏళ్లుగా కోటిపల్లి–నరసాపురం రైల్వే ప్రాజెక్టును పూర్తి చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. దీని వల్ల ప్రజల చిరకాల వాంఛ అయిన రైలు ప్రయాణం కలగానే మిగిలిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వలేదని సాకుతో నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చమురు సహజవాయువులు, కొబ్బరి ఉత్పత్తులు, ఆక్వా రంగం, వ్యవసాయరంగం సంబంధించిన ఉత్పత్తులను ఎగుమతులు చేయడానికి రైలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు ట్రాన్స్‌పోర్టు వల్ల అధిక భారం పడుతుందన్నారు. రైలు మార్గం వస్తే అన్ని వర్గాలకు అభివృద్ధి చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాను వెంటనే విడుదల చేసి కేంద్ర ప్రభుత్వంతో సంయుక్తంగా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రైలు ప్రయాణం అందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందించారు. కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. త్వరలోనే దీనికి మార్గం సుగమం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే సాధన సమితి నాయకులు బొంతు రమణ, గుంగుమళ్ల శ్రీనివాస్, రేవు తిరుపతిరావు, కారెం వెంకటేశ్వరరావు, బత్తుల సాయి, గిడ్ల వెంకటేశ్వరరావు, కుంచె బాబులు, మెండి డేవిడ్‌అంబేద్కర్, శెట్టిబత్తుల తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న రైల్వే లైన్ సాధన సమితి నాయకులు

వైద్యానికి నాగిరెడ్డి సాయం

ప్రజాశక్తి – ఆలమూరు

అనారోగ్యానికి గురైన గంగిరెడ్ల కాలనీకి చెందిన ముద్రగడ్డ యేసురాజు కుమార్తె అరుణ కుమారికి రావులపాలెం హీరో షోరూమ్ అధినేత కర్రి నాగిరెడ్డి రూ.10వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకష్ణదేవ రాయ కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీ, వైసిపి నేత డిపి రావు, తదితరులు పాల్గొన్నారు.

పెన్నులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కొండేటి

పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి – అయినవిల్లి

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లక్ష పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజలు నిర్వహించిన పెన్నులను ఆయన చేతుల మీదుగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎం.నాగవిజయలక్ష్మి, ఎఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, ఆలయ చైర్మన్ నంబూరి వెంకటరమణరాజు, ఎంఎల్ఎ తనయుడు కొండేటి స్టాలిన్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి – యంత్రాంగం

గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు ఆయన చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **మండపేట** సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చిట్టూరి వెంకటశ్రీధర్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సునీత, శేషారత్నం పాల్గొన్నారు. **ఆలమూరు** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.జాన్‌లింకన్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ రామస్వరూప్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** మండలం కామనగరువు పంచాయతీలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ నక్కా అరుణకుమారి పూలమాలలు వేఇస నివాళులర్పించారు. అనంతరం కుష్టు వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆర్.భాస్కరరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్‌వాడీలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట** మండలం వాడపాలెంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని మండల ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి ఎం.గంగాధర్, ఎంపిటిసి సభ్యులు భీమరాజు, ఎంపిడిఒ మహేశ్వరరావు, ఎఒ, సిబ్బంది పాల్గొన్నారు

ఆలమూరు ఎంపిడిఒ కార్యాలయంలో గాంధీకి అధికారుల నివాళి

కౌలురైతుల శ్రమదానం

ప్రజాశక్తి –రామచంద్రపురం

దాల్వా పంటకు సాగునీరు సక్రమంగా అందకపోవడంతో కౌలు రైతులు శ్రమదానం చేసి పంట కాలువను బాగు చేసుకున్నారు. కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో దాళ్వా పంటకు సాగునీరు సక్రమంగా అందకపోవడంతో కౌలు రైతులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువ పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో కౌలు రైతులంతా కలిసి శివల కాలువలో జమ్మలదిబ్బ వద్ద తూముల్లో పేరుకుపోయిన మట్టిని, ఇతర పూడికను తీశారు. ఇరిగేషన్ అధికారులు నీరు సక్రమంగా అందుతుందో లేదో పరిశీలించడం లేదని దీంతో తామే స్వయంగా కాలువను శ్రమదానం చేసి బాగు చేసుకున్నట్లు కౌలు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోజిబాబు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు చేస్తున్న కౌలు రైతులు

గ్యాస్ పైపులైను పనులు అడ్డగింత

ప్రజాశక్తి–ఐ పోలవరం

మండలంలోని గోగులంక గ్రామ పంచాయతీ పరిధిలోని బైరవలంకలో ఒఎన్‌జిసి గ్యాస్‌పైపులైను పనులను ప్రజలు సోమవారం అడ్డుకున్నారు. ఈ పనులను నిలిపేయాలంటూ పైపు లైన్ నిర్మాణ పనుల వద్ద ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం ఇవ్వాలని, రోడ్లు నిర్మించాలని, ప్రతి ఇంటికీ తాగు నీటి కుళాయిలు, కమ్యూనిటీ హాలు నిర్మించాలని గతంలో ఒఎన్‌జిసి అధికారులు, కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంటకేశ్వరరావు, నాయకులు దుర్గాప్రసాద్ సమయంలో వినతిపత్రం అందజేశామని తెలిపారు. అయినా తమ సమస్యను పరిష్కరించలేదన్నారు. సమస్యలను పరిష్కరించేవరకూ పైపులైను నిర్మాణం చేపట్టరాదని అడ్డుకున్నారు. అయితే ఆందోళనలో పాల్గొన్న గ్రామస్తులను ఎస్ఐ బెదిరిస్తున్నారని పలువురు వాపోయారు. ఈ కార్యక్రమంలో తిరికోటి మురళీకష్ణ, జాన్ ప్రసాద్, కూరాటి ఏడు కొండలు, మాదేటి శ్రీను, ఉండ్రు సాయి ప్రజలు పాల్గొన్నారు.

పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

జోడో యాత్ర విజయవంతం పట్ల హర్షం

ప్రజాశక్తి – అంబాజీపేట

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా మంచి స్పందన రావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జోడో యాత్ర ముగింపు సందర్భంగా కన్యకా పరమేశ్వరీ ఆలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. రానున్న కాలంలో మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ములపర్తి మోహనరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, నాయకులు ఎం.శివన్నారాయణ, మహ్మద్ ఇస్మాయిల్, చిట్ల జోగేశ్వరరావు, పమ్మి అర్జునరావు, ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజని, పులిదిండి బాలయోగి, హాబీబి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని రాష్ట్రం

ప్రజాశక్తి–ఉప్పలగుప్తం

వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగి పేద ప్రజలు అల్లాడుతున్నారని టిడిపి అమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. చల్లపల్లిలో సోమవారం టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు అధ్యక్షతన మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ వై.వెంకటేశ్వరరావు, ఎంపిటిసి మాజీ సభ్యులు బూసి బుజ్జిదొర, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జి.చిన్న, తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, నాయకులు డి.సత్తిబాబురాజు, ఎం.పోలయ్య, ఎం.బాబి తదతరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి తోట తదితరులకు ఆహ్వానం పలుకుతున్న కో ఆప్షన్ సభ్యులు శాంతకుమారి

సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకూ...

ప్రజాశక్తి – మండపేట

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం స్థానిక 11వ వార్డులో కౌన్సిలర్ కొవ్వాడ బేబి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎంఎల్‌సి తోట, మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, వైసిపి రాష్ట్ర నాయకులు వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి, రెడ్డి రాజాబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను తోట ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పనబాబు, కో–ఆప్షన్ సభ్యులు కోటి శాంతకుమారి, కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్, ఎం.సీతామహాలక్ష్మి, కె.పద్మావతి, ఎస్.శివభగవాన్, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ ఎల్లారమ్మ దేవస్థానం చైర్మన్ ఎల్.వెంకటేశ్వరరావు, గుంటూరి సత్యనారాయణ, వైసిపి పట్టణ, రూరల్ కన్వీనర్లు ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, ముక్కా దాలయ్య, పులగం శ్రీనివాసు, సచివాలయ కన్వీనర్ వై.వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కుంభాభిషేకం

ప్రజాశక్తి – మామిడికుదురు

శ్రీవల్లీ దేవసేన సమేత బాలసుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సోమవారం పుష్కర వార్షికోత్సవం సందర్భంగా కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చెల్లుబోయిన నాగేశ్వరరావు భారతి దంపతులచే గాడేపల్లి సీతారామశాస్త్రి గంటా శ్రీనివాసరావు అండ్ సన్స్ ఆధ్వర్యంలో 58 కళశాల వైనతేయ జలాలతోఈ అభిషేకం నిర్వహించారు. నెమలి వాహనంపై స్వామివారి విగ్రహాన్ని ఉంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, సర్పంచ్ రామశివసుబ్రహ్మణ్యం, వ్యాఖ్యాత గాడేపల్లి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి– యంత్రాంగం

జిల్లాలో సోమవారం వివిధచోట్ల కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహనా సదస్సులు జరిగాయి. **అమలాపురం** కిమ్స్ ఆసుపత్రిలో చర్మ వ్యాధి విభాగ వైద్య నిపుణులు కుష్టువ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ ఆచార్య మాట్లాడారు. తగిన చికిత్స ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. కుష్టు వ్యాధి అంటు వ్యాధి అనేది అపోహ మాత్రమే అని తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.సుబ్బారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు నిర్మూలనకు అందరూ కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమీజ్ రాజా, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలం అంగర పిహెచ్‌సిలో కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ పిఎన్ ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జె.అనూజప్రియాంక అవగాహన కల్పించారు. రత్నకుమారి మాట్లాడుతూ ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13వరకూ ప్రతి సచివాలయ పరిధిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేసి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. తొలుత గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, స్టాఫ్‌నర్స్ బి.శ్యామల, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌వి.రామారావు, ఎల్‌టి ఎం.అలీ, ఎంఎల్‌హెచ్‌పిలు దేవి, దివ్య, లెప్రసీ నోడల్ పర్సన్ వి.వెంకటేశ్వర్లు, టి.రామకృష్ణారావు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని ఇప్పనపాడు పంచాయతీ ఆవరణలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉప సర్పంచ్ కుంచే దుర్గాప్రసాద్ మాట్లాడారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ మగ్గం రాంబాబు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట** మండలంలో పంచాయతీల వద్ద పిహెచ్‌సి వైద్యులు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. సక్రమంగా వైద్యం అందిస్తే వ్యాధిని పూర్తిగా నిర్మూలించొ చ్చన్నారు. మోడేకుర్రు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, వెంకటేశ్వరరావు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు, గ్రామపెద్దలు హాజరయ్యారు.

కిమ్స్‌లో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం దానం

ప్రజాశక్తి– ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రులో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చెన్నుబొట్ల రామలింగమూర్తి స్థలాన్ని దానంగా ఇచ్చారు. గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామలింగమూర్తి చిన్న కుమారుడు సత్య వేణుగోపాలరావు జ్ఞాపకార్థం 3.75 సెంట్లు భూమికి సంబంధించిన పత్రాలను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.అన్నపూర్ణకు రామలింగమూర్తి, ఆయన పెద్ద కుమారుడు వెంకట రమణమూర్తి అందించారు. అనంతరం స్థల దాతలను గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు డి.బాలమ్మ, సొసైటి చైర్మన్ ఎం.పుండరీకాక్షుడు, వార్డు సభ్యులు ఎం.సీతారామస్వామి, జె.మహాలక్ష్మి, వైసిపి నాయకులు బి.అబ్బులు, వి.చినబాబు, సిహెచ్.దుర్గారావు, వెంకటేశ్వరరావు, పి.వీరబాబు, ఎస్.శివాజీ, బి.గణేష్, ఎం. రామం, సిఐటియు నాయకులు పి.బేబిగంగారత్నం, అంగన్‌వాడీ టీచర్ ఎస్.భారతి, అంగన్‌వాడీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థల పత్రాలను అందిస్తున్న దాతలు

రత్నగిరిపై రాత్రి వేళా అన్నదానం చేయాలి

డయల్ యువర్ ఇఒకు ఓ యాత్రికురాలి వినతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరి కొండపైకి విచ్చేసిన భక్తులకు రాత్రి సమయంలో కూడా ఉచితంగా అన్నదానం గాని, అల్పాహారం కానీ ఏర్పాటు చేయాలని దీని వలన పేద మధ్యతరగతి భక్తులకు ప్రయోజనం చేకూరుతుందని కిర్లంపూడి చెందిన కష్ణవేణి అనే యాత్రికురాలు సోమవారం కొండపైన దేవస్థానం ఇఒ ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి నిర్వహించిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో అభ్యర్థించారు. అనంతరం ముఖ్యంగా వ్రత మండపాలలో వ్రతం నిర్వహించుకునే వారికి రవిక ముక్క కాకుండా రవిక(జాకెట్) వ్రత మండపం పైన ఇచ్చే బియ్యం ప్రమాణం పెంచాలని కాకినాడకి చెందిన విశ్వేశ్వరరావు కోరారు. సత్రం గదులు ఇచ్చే కౌంటర్ల వద్ద ఉచిత కల్యాణ మండపం ఇచ్చే కౌంటర్ వద్ద కంప్యూటర్ పనిచేయటం లేదన్న సాకుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మరొకరు ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట పెళ్లి చేసుకుని స్వామి వారి వ్రతం దర్శనానికి వచ్చినప్పుడు తమ బంగారం వస్తువు పడిపోయిందని ఆ వస్తువు అక్కడ పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి దొరికిందని తెలుసుకొని అడిగితే దొరకలేదని సమాధానం వచ్చిందని అక్కడ ఉన్న సీసీ కెమెరాలు చెక్ చేస్తే ఆ సీసీ కెమెరా లు పనిచేయలేదని కాకినాడ చెందిన కళ్యాణ్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు వివిధ విభాగాలు ఏఈవోలు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ ఆమోదం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో ఆమోదించారు. సోమవారం రత్నగిరిపై ట్రస్ట్ బోర్డ్ సమావేశ మందిరంలో చైర్మన్ ఐవి రోహిత్ అధ్యక్ష తన దేవస్థానం ఇఒ ఎన్‌విఎస్ఎన్ మూర్తి పాలన, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు 20 అంశాలను చైర్మన్ ఆమోదం కొరకు ప్రవేశ పెట్టారు. ముఖ్యంగా సత్యగిరి కొండపైన నూతనంగా నిర్మించిన 138 గదులు, శివ సదన్ సత్రంలో 29 లక్షల వ్యయంతో ఏసీలు కొనుగోలుకు వివిధ సత్రాల్లో 10 సంవత్సరాల నుండి పాడైపోయిన ఏసీలు స్థానే కొత్తగా ఎసి లు 12 లక్షలు వ్యయంతో కొనుగోలు చేసే అంశాన్ని ఆమోదించారు. అన్నవరం దేవస్థానం దత్తత దేవాలయమైన కోరుకొండ లక్ష్మీ నరసింహ ఆలయం వార్షిక కల్యాణానికి రంగులు వేయుటకు విద్యుత్ అలంకరణకు నాలుగు లక్షలు ఖర్చు అంశాన్ని ఆమోదించారు. కొండపైన వివిధ ప్రదేశాల్లో పోలరాయిడ్ ఫొటోస్ తీసుకునే హక్కు లైసెన్స్‌ను అంశాన్ని ఆమోదించారు ప్రధాన రాజు గోపురానికి రెండు లక్షల వ్యయంతో ప్రకాశించే విద్యుద్దీపాలంకరణకు ఆమోదించారు. ఇంకా జనవరి నెల స్వామి వారి ఆదాయ వ్యయాలు సంబంధించిన అంశాన్ని, అన్నదాన విభాగం చెందిన ఆదాయ, వ్యయాలు అంశాన్ని ఆమోదించారు సమావేశంలో ఏసీ రమేష్ బాబు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

1న కాలభైరవ స్వామి తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాట్లాడుతున్న బొడ్డు సత్యనారాయణ

తాళ్ళరేవు మండలం కోరంగి పంచాయతీ సుబ్బారాయుడు దిమ్మ సెంటర్ ప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన కాలభైరవ స్వామి తీర్థ మహోత్సవం ఏడు గ్రామాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన జరగనున్నట్లు నిర్వాహకులు బొడ్డు సత్యనారాయణ తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు స్వామి వారి దర్శనానికి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆదే రోజు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పేసింగి ఈశ్వరరావు, గెడిమొగ, పెదవలస, లక్ష్మీపతిపురం, చిన్న వలస, చిన్న బొడ్డు, పెద్ద బొడ్డు వెంకటయ్య పాలెం, సీతారామపురం యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కాలభైరవుడికి ఆరున్నర లక్షలతో వెండి ఆభరణాలు

కోరంగి పంచాయతీ సుబ్బారాయుడు దిమ్మ సెంటర్లో కాలభైరవ స్వామి విగ్రహానికి శ్రీ గణేష్ మహాలక్ష్మి చేపల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆరున్నర లక్షలతో 6 కేజీల 900 గ్రాముల వెండి ఆభరణాలు బహుకరించారు. ఈ సందర్భంగా గుడ్డువాని తూము సెంటర్ నుంచి సంఘానికి చెందిన పలువురు దంపతులు ఊరేగింపుగా వచ్చి స్వామివారికి ఆభరణాలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘానికి చెందిన 110 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ లో 31వేల మంది చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల పరిధిలో ఆయుష్మాన్ భారత్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాలు చేపడుతుండగా ఇప్పటివరకు 31,125 మంది ప్రజలు ఆయుష్మాన్ భారత్ యాప్‌లో ట్యాగింగ్ పూర్తయినట్లు సామర్లకోట ఎంపిడిఒ కె.శ్రీలలిత తెలిపారు. వారిలో 22 వేల మందికి వాలంటీర్లు ఈకేవైసీని పూర్తి చేసినట్లు శ్రీలలిత చెప్పారు. సామర్లకోట మండలంలోని అన్ని గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో "సిటిజన్ ఔట్ రీచ్" అవగాహన కార్యక్రమాలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఎం పి డి వో డి శ్రీలలిత పరిశీలించి మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న తోడు, ఆ సంక్షేమ పథకాల నేస్తం, అమ్మఒడి, సున్నా వడ్డీ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, వారి జీవన ప్రమాణాలను పెంపొందించ, ఆదాయ మార్గాలను సంబంధించిన ఆయా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పరిధిలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పురాతన సంప్రదాయాలు కొనసాగించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజంలో అంతరించిపోతున్న ప్రాచీన సంప్రదాయాలను కొనసాగించవలసిన బాధ్యత మనందరిపై ఉందని టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి పైల సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని నిర్వహించే బల్లల పండుగను ప్రారంభించారు. అనంతరం మేళతాళాలతో వివిధ కళారూపాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మద్ది కనకరాజు, కల్లపల్లి శ్రీను, పొట్లూరు రమేష్ అమలాపురపు శ్రీను తోకాడ రమేష్ దమరసింగి రాఘవ ఉన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ఏలేశ్వరం మండల పెన్షనర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఉదయగిరి సోమరాజు తండ్రి చిన్న బుజ్జి రాజు 62వ వర్ధంతి పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ శైలజ, గోళ్ల నాగేశ్వరరావు, కటకం కిరీటిబాబు తదితరులు ఉన్నారు.

మహా గజమాల యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అల్లవరం

అల్లవరం మండలం ఓడలరేవు నుంచి వై.జంక్షన్ మీదుగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వరకు మంగళవారం జరిగే మహా గజమాల యాత్రను జయప్రదం చేయాలని రాజోలు తాలూకా అగ్నికులక్షత్రియ యువజన సేవా సంఘం అధ్యక్షులు, మహాగజమాల వ్యవస్థాపకులు చింతా మహానగరాజు సోమవారం పిలుపునిచ్చారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాత భక్త శిఖామణి కొపనాతి కృష్ణమ్మ 12 ఏళ్లుగా మహా గజమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి, అన్ని అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు, పెద్దలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతా మహానగరాజు, రాష్ట్ర అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి వెంకటరామారావు, రాజోలు నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ సమైక్య సంఘాల అధ్యక్షులు యిళ్ల వెంకటరమణ, గన్నవరం నియోజకవర్గ అగ్నికులక్షత్రియ సమైక్య సంఘాల అధ్యక్షులు శేరు శ్రీను, అమలాపురం తాలూకా అగ్నికులక్షత్రియ సంఘాల అధ్యక్షులు పెమ్మాడి సాయిబాబు, రాజోలు తాలూకా అగ్నికులక్షత్రియ సేవా సంఘం సభ్యులు, గజమాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ వివాదాలకు చెక్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ జె.వెంకటేశ్వరి అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకంలో భాగంగా మండలంలో మొదటిగా సోమవారం విలసవిల్లిలో డ్రోన్ ఫ్లయింగ్ పనులను ప్రారంభించారు. సర్వే అనంతరం తమ గ్రామంలో వందలాదిమందికి ప్రభుత్వ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గెద్దం సంపదరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సరేష్, ఎంపిడిఒ కెసిహెచ్.గౌరీశంకర్, సర్వే డిటి, సుబ్రహ్మణ్యం, వీఆర్ఒలు అహ్మద్అలీషా, ఎస్.పళ్లరాజు, ఎ.రాము పంచాయతీ కార్యదర్శులు దసరి కృష్ణ, కెసిహెచ్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి కారుణ్య నియామకం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులు ఇద్దరికి జూనియర్ సహాయకులుగా కలెక్టర్ కృతికా శుక్లా ఉద్యోగ నియామక పత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసురావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ గండేపల్లి మండలం నీలాద్రిరావు పేటలో ఇటీవల కానుకోలను శ్రీను కుమారుడు గడ్డి మందు తాగి చనిపోవడంతో వారి కుటుంబాన్ని, తాళ్లూరుకు చెందిన పులప సూరయ్య భార్య గన్నమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, తాళ్లూరులో ఇటీవల మరణించిన కిలారి అప్పారావు కుటుంబాన్ని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ సిద్ధా బత్తుల అబ్బులు కుటుంబాన్ని, సూరంపాలెం గ్రామానికి చెందిన పగడాల సత్తిబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గండేపల్లి, జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్య నారాయణ, దాపర్తి సీతారామయ్య, కురుకూరి చౌదరి, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, కొండ్రపు అప్పలరాజు, కుంచే రామకష్ణ, దొర, గురజాల వీరబాబు, పైణి శ్రీను, ప్రగడ రెడ్డి వీరబాబు, గోవిందు, నారాయణరావు, పగడాల చిట్టబ్బాయి, బట్ల నరేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట, మండపేట, ఐ.పోలవరం

సామర్లకోట, మండపేట, ఐ.పోలవరం మండలాల్లో పదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. స్థానిక యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 124 పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్‌ను సోమవారం వార్డు కౌన్సిలర్ ఆవాల లక్ష్మీ నారాయణ అందజేశారు. అనంతరం పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఆహార పదార్థాలను రుచిచూసి నాణ్యతను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం యు.సత్యనారాయణ, ఉపాధ్యాయుడు కెనడి తదితరులు పాల్గొన్నారు.మండపేట మండలం కేశవరం జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు నిబద్ధతతో చదివి లక్ష్యాలను సాధించాలన్నారు. తొలుత గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐ.పోలవరం, కొమరగిరి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ప్రజాప్రతినిధులు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి, ఎం.జ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు సభ్యులు ముదునూరి సతీష్‌రాజు, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి వెంకట రాఘవరాజు, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, కొమరగిరి సర్పంచ్ విచాముండేశ్వరి, ఎంపిటిసి సభ్యులు సఖిలే పద్మ, కొమరగిరి, ఐ.పోలవరం హెచ్ఎంలు కె.శ్రీనివాసరావు, వీధి సురేష్‌బాబు, పిఎంసి చైర్మన రేవు సౌరెడ్డి పాల్గొన్నారు.

లోకేష్‌పై బురద జల్లడం తగదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లోకేష్ పాదయాత్రపై అధికార పార్టీ బురద జల్లడం తగదని పనసపాడు సర్పంచ్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేష్ అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు విశేషస్పందన వస్తుందన్నారు. ఒక్క కుప్పం నియోజక వర్గంలోనే లక్షలాదిమంది తెలుగు యువత తరలివచ్చి ఘన స్వాగతం పలికారని దీన్నిబట్టి చూస్తే అంతకు మించిన రెట్టింపుతో ఉభయగోదావరి జిల్లాలో పాదయాత్రను ఎంఎల్ఎ రాజప్ప హయాంలో విజయవంతం చేస్తామన్నారు.

యుకో బ్యాంకు కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నిందితుల వివరాలు వెల్లడిచేస్తున్న ఎఎస్‌పి శ్రీనివాస్

కాకినాడ యూకో బ్యాంకులో నకిలీ బంగారం వస్తువుల తనఖా పెట్టి రూ.2.45,8400 లోన్ రూపేణా కాజేచేసిన కేసులో ప్రధాన నిందితుడు గోల్డ్ అప్రైజర్ తాడోజు శ్రీనివాసరావు, అతనితోపాటుగా మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినటుట కాకినాడ ఎఎస్‌పి పి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన పలు వివరాలను ఆయన వివరించారు. తాడోజు శ్రీనివాస రావు కాకినాడ యూకో బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్నాడని, బ్యాంకును మోసం చేసి, నకిలీ బంగార వస్తువులను తనఖా పెడుతూ వస్తుండేవాడన్నారు. ప్రధాన నిందితుడైన శ్రీనివాసరావుతో పాటు 31 మందిపై యూకో జోనల్ మేనేజర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కాకినాడ డిఎస్‌పి పి.మురళీకష్ణారెడ్డిని దర్యాప్తు అధికారిగా నియమించామ న్నారు. కేసు నమోదుకు ముందే అప్రైజర్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం నాలుగు బృందాలను ఏర్పాటు చేశామనారు. ఒక సంవత్సరం మూడు నెలలుగా యూకో బ్యాంకులో బంగారు నగలను తాకట్టు పెట్టిన గుర్తించామని, మొత్తం 30 మంది పేర్లపై ఈ విధంగా తాకట్టుపెట్టి 60 దఫాలుగా 8 కేజీల316 బంగారు నగలను తాకట్టుపెట్టి రుణాలను తీసుకున్నట్లుగా గుర్తించామన్నారు. ప్రధాన నిందితుడు శ్రీనివాసరావును, అతనికి సహకరించిన బంధువులు కొత్తల రాంబాబు, కొండేపూడి కొండరాజులను, సోమవారం అరెస్టు చేశామన్నారు. నిందితులనుంచి మరిన్ని వివరాల కోసం పోలీస్ కస్టడీకి అనుమతి ఇవ్వాల్సిందిగా కోర్టును ఆశ్రయిస్తూ పిటీషన్ ఫైల్ చేశామన్నారు. కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత వీరిని, పోలీస్ కస్టడీకి తీసుకుని సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. కేసు దర్యాప్తులో ప్రముఖ పాత్ర వహించిన కాకినాడ డిఎస్‌పి మురళీకృష్ణ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ నాయక్, ఇతర అధికార బృందాన్ని జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు అభినందించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

శివకష్ణ ఫైల్ ఫోటో

పెద్దాపురం మండలం రాజుపాలెం గ్యాస్ కంపెనీ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన పోలిపల్లి కృష్ణ, సూర్యడమ్మల కుమారుడు యువకుడు పోలిపల్లి శివకష్ణ (25) మృతి చెందాడు. పోలిపల్లి శివకష్ణ ఆదివారం సాయంత్రం చీకటి సమయంలో ప్రతిపాడులోని బంధువుల ఇంటికి వెళుతుండగా రాజుపాలెం గ్యాస్ కంపెనీ సమీపానికి వచ్చేసరికి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో శివకష్ణ అక్కడికక్కడే మతి చెందాడు. మతుడు విద్యుత్ లైన్ల కార్మికుడిగా పని చేస్తున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో 14వ ఆర్థిక సంఘం నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు చాలావరకు పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను మున్సిపల్ కాంట్రాక్ట్ కమిటీ ఆదేశించింది. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చాంబర్‌లో సోమవారం సాయంత్రం కాంట్రాక్ట్ కమిటీ సమావేశాన్ని చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోసెస్, గోకిన సునేత్రా దేవిల ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ సభ్యులు కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు తదితరులు మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ. 60 లక్షలు విలువచేసే అభివద్ధి పనులు పలు వార్డుల్లో పెండింగ్లో ఉన్నాయని దానికి కారణాలు ఏమిటో తెలపాలని అధికారులను కాంట్రాక్టర్ సత్య నారాయణను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ సత్యనారాయణ వివరణ ఇస్తూ ఇప్పటికే తాము అధిక మొత్తంలో పెట్టుబ డులు పెట్టామని, వాటికి సంబంధించి బిల్లులు తమకు రావడం లేదన్నారు. దానికి సంబంధించి మున్సిపల్ డిఈ అహ్మద్ వివరణ ఇస్తూ తమ కార్యాలయం నుంచి బిల్లులను క్లియర్ చేసి పంపించామని బదులిచ్చారు. అయితే ట్రెజరీలో తమ బిల్లులను మంజూరు చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంట్రాక్టర్ సత్యనారాయణ తెలిపారు. కాగా మార్చి నెలాఖరులోగా పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి, వారి బిల్లులను అందించే విషయంలోనూ ట్రెజరీ అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్లు, చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు ఆదేశించారు.

ఫిల్టర్ బెడ్ చెరువులో గోదావరి జలాలను వెంటనే నింపండి :

రానున్న వేసవికాలం దృష్ట్యా సామర్లకోట పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్ (ఎన్ఎఫ్‌సిఎల్) చెరువులో పూర్తిస్థాయిలో గోదావరి జలాలను నింపి ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ జాన్ మోసెస్ లు మున్సిపల్ డిఈ అహ్మద్, కమిషనర్ నయీమ్ అహ్మద్‌లను ఆదేశించారు. మార్చి 30వ తేదీన గోదావరి జలాల ప్రవాహాన్ని ఇరిగేషన్ అధికారులు వేసవి కాలం పూడికతీతల కార్యక్రమం నేపథ్యంలో జలాల ప్రవాహాన్ని నిలుపుదల చేస్తున్నట్టు వారు తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ అధికారు లతో తక్షణమే మాట్లాడి ఫిల్టర్ బెడ్ చెరువులో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో నింపి, వేసవిలో పట్టణ ప్రజలు ఏమాత్రం తాగునీటి ఇబ్బందికి గురికాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో కౌన్సిలర్లు నమ్మి భద్ర రావు, నమ్మి శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ కాంటాక్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- మిల్లర్లకు సివిల్ సప్లయిస్ డిఎం పుష్పమణి హెచ్చరిక

ప్రజాశక్తి - కోటనందూరు

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవని సివిల్ సప్లై డిప్యూటీ మేనేజర్ పుష్పమణి హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ధాన్యం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తడిసిన ధాన్యం మొక్క అయి పోవడం వల్ల రైతులు వద్ద నుండి ముందుగా డబ్బులు వసూలు చేస్తున్నారని, రైస్ మిల్లర్ల వద్ద ఒకటి రెండు రోజులు సమయం పడుతోందని, అంతేకాక 5 కేజీలు ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు స్థానిక రైతులు ఫిర్యాదు చేశారు. దీనితో జిల్లా సివిల్ సప్లయిస్ డిప్యూటీ మేనేజర్ పుష్పమణి రైతులతోనూ, రైస్ మిల్లర్లతోనూ, రైతు భరోసా కేంద్రం సిబ్బందితో, స్థానిక ప్రజాప్రతినిధులతోనూ స్థానిక ఎపిడిఒ కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రైస్ మిల్లర్లు రైతులను ఏ రకంగా దోపిడీ చేస్తున్నారనే పలు ఆసక్తికర అంశాలను రైతులు అధికారులు ముందు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మినీ మిల్లింగ్ మిషన్ ఫీడింగ్ 22 నుండి 23 పాయింట్లు ఉండవలసి ఉండగా, రైస్ మిల్లర్లు ఈ 25 పాయింట్లు ఇంకా అధికంగా ఫీడింగ్ చేసి ధాన్యాన్ని తీసుకోవడం వల్ల ధాన్యం ముక్కలు కావడం జరుగుతోందన్నారు. రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది మినీ మిల్లింగ్ మిషన్ ద్వారా చేస్తున్న ఫీడింగ్ వల్ల రైసు తక్కువ ముక్క అవుతుందని, రైస్ మిల్లర్లు మినీ మిల్లింగ్ మిషన్‌లో చేస్తున్న ఫీడింగ్ రైస్ ఎక్కువ ముక్కల వుతుందని రైతులు అధికారులకు తెలియజేశారు. రైస్ ఎక్కువగా ముక్కవుతున్న రైతుల వద్ద నుండి మిల్లర్లు ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు చెల్లిస్తేనే ధాన్యాన్ని చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో డిప్యూటీ మేనేజర్ పుష్పమణి మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను అతిక్రమించిన మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని, రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది మినీ మిల్లింగ్ మిషన్ ద్వారా ఇచ్చిన ఫీడింగ్‌నే రైస్ మిల్లర్లు అనుసరించాలని సూచించారు. కోటనందూరు మండలానికి అదనంగా మరొక టెక్నీషియన్ ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. మండలంలో 12,400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయవలసి ఉండగా ఇప్పటి 8,300 మెట్రిక్ టన్నులను కొనుగోలు జరిగిందని, 4,100 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షులు ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు విధానాన్ని రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అనుసరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యవసాయ అడ్వైజర్ కమిటీ సభ్యులు లంక ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అడ్వైజర్ కమిటీ సభ్యులు సుర్ల రాజు గొర్ల రామచంద్రరావు, మండల కో ఆప్షన్ సభ్యులు జగతల కోట సత్తిబాబు, కొరుప్రోలు కృష్ణ, తుని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకష్ణ, ఏవో చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు,

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT JUDGE AT VIJAYAWADA
FCOP NO:- 1090/2019

Between:-
Dontamsetty Jaya Lakshmi
...**Petitioner**
And
Dontamsetty Tata Rao, S/o, Gangadhara Rao, Dr.No: 11, Pervari Colony, Bandaru Lanka, Amalapuram, East Godavari District: 533221.

పై నెంబరు గల పిటీషన్ ను పిటీషనరు విడాకుల నిమిత్తము శ్రీకోర్టు వారి ఎదుట దాఖలు పరచినారు. సదరు రెస్పాండెంటు అయిన దొంతంశెట్టి తాతారావు తండ్రి, గంగాధరరావు, డోరు నెం: 11, పెర్వరి కాలనీ, బందారులంక, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా వారు శ్రీకోర్టువారి నోటీసులను తీసుకొనక జాప్యం చేయుచున్నారు. పదరు రెస్పాండెంటు హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ది.16-02-2023వ తేదీన ఉదయం 10.30ని॥లకు రెస్పాండెంటు స్వయముగా గాని, ప్లీడరుగారి ద్వారా కాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల శ్రీకోర్టు వారు పరోక్షముగా తీర్మానించెదరు.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది.

వాయిదా: 16-02-2023

దొంతంశెట్టి జయలక్ష్మీ
పిటీషనరు

In The Court o The VIIth Addl. Motor Accidents Claims Tribunal District Judge : Gudur
M.V.O.P.No. 14 / 2019

Yanamala Polamma - Claimant
Vs
1. Danduboina Ganga Raju
and 2 others - Respondents

Notice

To,
R1. Danduboina Ganga Raju (Driver), S/o **Satyanarayana,** Residing at D.No. 6-272, Mallayapeta, Rajahmundry Town, East Godavari Dist.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-2-2023** దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఓ. అబ్బయ్య రెడ్డి,
వి. నరసింహారావు,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

వంట గ్యాస్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గ్యాస్ వినియోగంపై జయరోహన్ ఇండేన్ గ్యాస్ ప్రొప్రైటర్ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల్లో విద్యార్థులకు అవగాహన ఉండేందుకు వారి కుటుంబికులకు, పరిసర ప్రాంత ప్రజలకు తగిన సమాచారం అందేందుకు గ్యాస్ వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్టు చెప్పారు. గ్యాస్ లీకేజీ అయితే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయనే అంశాలపై మాట్లాడుతూ ప్రధానంగా గ్యాస్ వినియోగదారులు సిలిండర్‌ను నిలువుగా నిలబెట్టడం, గ్యాస్ సిలిండర్ స్టవ్ కంటే ఎత్తులో ఉంచడం, గ్యాస్ లీకేజీ అయిన వెంటనే విద్యుత్ లైట్లు ఆర్పడం లేదా వెలిగించడం చేయకూడదని చెప్పారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1906 సంప్రదించవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ కె.హరేరామకృష్ణ, అధ్యాపకులు ఎస్‌కె.మదీనా, వివి.సుబ్బారావు, డి.రాజు, ఇఎస్ఆర్ఎస్.శర్మ, ఎస్‌సిహెచ్‌వి.శివాజీ, కె.రఘు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని పలువురు అన్నారు. సోమవారం నందం గనిరాజు జంక్షన్ వద్ద ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువత- హరిత' (గో గ్రీన్ చాలెంజ్) కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి ఇషా చావ్లా, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ 'హరిత - యువత' కార్యక్రమం పేరుతో ఎంపీ మార్గాని భరత్ రామ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. రాజమండ్రి ముఖ చిత్రాన్ని మార్చేందుకు జిల్లా కలెక్టర్, కమిషనర్, ఎంపీ భరత్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, వీరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా అనేక విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం చాలా స్ఫూర్తి వంతమైనదని సినీ నటి ఇషా చావ్లా అన్నారు. ఈ సభలో నగర కమిషనర్ దినేష్ కుమార్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, ఎన్‌వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చివటంలో ఘనంగా బల్లల పండుగ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలో రజకుల కుల దేవత ఈదమ్మ జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 15 ఏళ్ల నుంచి ఏటా గ్రామస్తుల సహకారంతో జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్టు చివటం శ్రీ లక్ష్మీ గణపతి రజక సంఘం అధ్యక్షుడు రాజమండ్రి సత్యనారాయణ తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ జాతరలో మేళతాళాలు, బాజా భజంత్రీలు, కోయ డాన్సులు, తీన్మార్లతో గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి శ్రీనివాసరావు, రాజమండ్రి గోపాలకృష్ణ, ఇల్లింద్రపర్తి సత్యనారాయణ, రాజమండ్రి సూర్యారావు, ఇల్లింద్రపర్తి వెంకట్రావు, రాజమండ్రి వినాయకుడు, శంకరం, పెద రామారావు, సలహాదారు రాజమండ్రి శివన్నారాయణ, రాజమండ్రి వీరాస్వామి పాల్గొన్నారు.

సిటిజన్ ఔట్‌రీచ్ కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో విస్తతంగా జరుగుతున్న సిటిజన్ ఔట్‌రీజ్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకయమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన జడ్జి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి సోమవారం గౌతమి జీవ కారుణ్య సంఘం, జిల్లా ప్రభుత్వాసుపత్రిని సోమవారం సందర్శించారు. గౌతమి జీవ కారుణ్య సంఘంలో వద్ధులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. వంటశాల, భోజనశాల మరియు వసతి గదులను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన న్యాయమూర్తి సైకియాట్రిక్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న వైద్య సదుపాయాలు, రోగుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, ఎటువంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

రావిపాటి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

పితృవియోగంతో బాధ పడుతున్న మండలంలోని కడియపులంక గ్రామానికి చెందిన శ్రీ విజయదుర్గా నర్సరీ అధినేత రావిపాటి రామకృష్ణ సోదరులను వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సోమవారం పరామర్శించారు. ఆదినారాయణ చిత్రపటం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. రావిపాటి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాస్, ఆరేటి వెంకట్రావు, బోడపాటి సత్తిబాబు, వారా రాము తదితరులు ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ 12వ వార్డ్ కౌన్సిలర్ భీమవరపు విజయ్ కుటుంబానికి సిఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.5లక్షల చెక్కును ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీస్‌కుమార్ సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, పెన్మత్స చిట్టిరాజు, వి.రాజబాబు, వైస్ చైర్మన్ బోను రాజు, సిహెచ్.శ్రీనివాసరావు, వైసిపి టౌన్ కన్వీనర్ బొంతు సత్యశ్రీనివాస్, కౌన్సిలర్ రామకృష్ణరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 84/2022

Between:
Jaddu Leela Mruthyumjaya, S/o. Sriramulu, Hindu, aged 58 years, D.No. 36-27-2, Balla Vari Veedhi, Innispeta, Rajamahendravara, E.G.Dist.
...Plaintiff
AND
Rao Venkata Pathi Rajundra and Others ***...Defendants***
D-1: Rao Venkatapathi Rajendra, S/o. Venkata Rama Rao, Hindu, Aged about 58 years, Diwancheruvu Village, Rajanagaram Mandal and working at Srikrishnapatnam Village, Srikrishnapatnam M.P.P.School, Rajanagaram (M) ***...Defendant***

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.02-03-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, **ఆర్.ఎం.కృష్ణ**
30-1-23. అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
ఓ.ఎస్.నెం. 426/2022

బిట్వీన్:
పల్లా వెంకటేశ్వరరావు ***...వాది***
మరియు
బత్తుల అరుణ్‌కుమార్ ***...ప్రతివాది***
టు: బత్తుల అరుణ్‌కుమార్, తండ్రి: వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, నివాసం: డో.నెం.1-6/1, రఘుదేవపురం గ్రామం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.06-02-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాడ్రేవు సత్యమూర్తి
రాజమండ్రి, అడ్వకేట్, రాజమండ్రి.
30-1-23. సెల్: 98665 39256

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 11/2022
ఇన్ ఓ.ఎస్.నెం. 106/2017

బిట్వీన్:
మొగలి త్రిమూర్తులు
...అప్పిలెంట్ /ప్రతివాది
మరియు
పుప్పాల వెంకట రామారావు
...రెస్పాండెంటు /వాది
టు: పుప్పాల వెంకట రామారావు, తండ్రి: నారాయణరావు, 45 సం॥లు, వ్యాపారం, C/o. డో.నెం. 4-3-102/బి, హెబ్రోను చర్చి దగ్గర, మాధాపురం రోడ్డు, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన పుప్పాల వెంకట రామారావు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అప్పీలు ఎ.ఎస్.నెం. 11/2022 పై ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ది.10-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలియజేసుకొనవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.** మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

//By Order of The Hon'ble XII Addl. Dist. Judge Court//

G.SURYA PRAKASHARAO
Advocate, Pithapuram